RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)


సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 312 పేజీలు - 04 వెల - 05/- మంగళవారం 23 జూలై 2024

# చంద్రబాబు విజనరీ నాయకుడు ..

## ఏపీ అభివృద్ధికి ఎంతగానో కృషి!





2లో

- చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు.
- శాసనసభ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.
- రాష్ట్ర విభజనతో నవ్యాంధ్రకు నష్టం వాటిల్లిందని, అలాంటి స్థితిలో అన్ని రంగాల అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషి చేశారని గుర్తుచేశారు.
- 2014 నుంచి 2019 వరకు రాష్ట్రానికి పెట్టుబడుల వరద కొనసాగిందన్నారు.
- రాజధాని నిర్మాణానికి అపూర్వ కృషి సాగిందని, 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలు దెబ్బతిన్నాయని గవర్నర్ పేర్కొన్నారు.



# మదనపల్లి అగ్నిప్రమాద ఘటనపై చంద్రబాబు సీరియస్.!

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 22:** ఆంధ్రప్రదేశ్ లోని అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి (ఉమ్మడి చిత్తూరు జిల్లా) సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనపై కూటమి ప్రభుత్వం అత్యవసర విచారణకు ఆదేశించింది. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో కీలక ఫైల్స్ దగ్ధం అయ్యాయని సమాచారం.



మిగతా 2లో

## రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలి

### సుప్రీం ఆదేశం.



**వైఎస్ వివేకా హత్య కేసులో బెయిల్ రద్దు పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ.!**

**-శివశంకర్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ సునీత పిటిషన్.**

**-ఈ కేసులో తాము ఇంకా కౌంటర్ దాఖలు చేయలేదన్న సీబీఐ.**

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జులై 22:
వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు శివశంకర్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈరోజు విచారణ జరిపింది. శివశంకర్ రెడ్డి బెయిల్ ను రద్దు చేయాలని కోరుతూ వివేకా కూతురు సునీత ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈనాటి వాదనల సందర్భంగా సీబీఐ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... ఈ కేసులో తాము ఇంకా కౌంటర్ దాఖలు చేయలేదని కోర్టుకు తెలిపారు. కౌంటర్ దాఖలు చేసేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలో రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి కోర్టు ఆదేశించింది. సెప్టెంబర్ రెండో వారంలో తదుపరి విచారణ జరుపుతామని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజీవ్ కుమార్ ల ధర్మాసనం ప్రకటించింది. సెప్టెంబర్ 9 నుంచి మొదలయ్యే వారంలో లిస్ట్ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

# మధుసూదన్ రావు గుర్తుపెట్టుకో..

## అని హెచ్చరించిన జగన్.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 22:
ఏపీలో నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆరంభం అయ్యాయి. అయిదు రోజుల పాటు కొనసాగనున్నాయి. పూర్తిస్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టదలచుకోలేదు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలోని తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.ఇప్పుడు కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ వైపే మొగ్గు చూపింది. మూడు నెలల కాలానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభకు సమర్పిస్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై చర్చించడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టుబట్టనుంది.ఇందులో భాగంగా వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆ పార్టీకి చెందిన ఇతర శాసన, మండలి సభ్యులు.. నల్ల కండువాలను ధరించి నిరసన వ్యక్తం చేస్తోన్నారు. ఉభయ సభల్లో ప్రదర్శించడానికి ప్లకార్డులను వాళ్లు వెంట తెచ్చుకున్నారు. చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వానికి నిరసనగా నినాదాలు చేశారు.దారిలోనే పోలీసులు- వైఎస్ జగన్ సహా మిగిలిన సభ్యులందరినీ అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. అసెంబ్లీ వైపు వెళ్లడానికి ప్రయత్నించిన జగన్‌ను పోలీసులు అడ్డుకున్నారు. ఆ సమయంలో తోపులాట చోటు చేసుకుంది. పోలీసులతో వాగ్యుద్ధం నెలకొంది. జగన్ సహా



మిగిలిన వారిని పోలీసులు వెనక్కి నెట్టే ప్రయత్నానికి దిగడం వారిలో ఆగ్రహావేశాలకు కారణమైంది.దీనితో పోలీసుల తీరుపై జగన్ మండిపడ్డారు. తమ చేతుల్లో ఉన్న ప్లకార్డులను లాక్కుని, చించిపడేసే హక్కు, అధికారం ఎవరు ఇచ్చారంటూ నిలదీశారు జగన్. మధుసూదన్ రావ్ గుర్తు పెట్టుకో.. అంటూ తనను అడ్డుకున్న పోలీసు అధికారిని ఉద్దేశించి హెచ్చరించారాయన. ఎల్లకాళం ఇదే మాదిరిగా ఉండదు. ప్రజాస్వామ్యంలో ఉన్నాం మనం. నీ టోపీ మీద ఉన్న సింహాలకు అర్థం ఏమిటో తెలుసా?. అధికారంలో ఉన్నవాళ్లకు సెల్యూట్ కొట్టడం కాదు.. అంటూ జగన్ హితవు పలికారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి పోలీసులు ఉన్నారని గుర్తు చేశారు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా

### పరిపాలన అందించాలి.!



-సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీఏపక్షాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం.

-సమావేశానికి హాజరైన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు.

-మంత్రులకు ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేసి ముఖ్యమంత్రి.

2లో

## శిశుపాలుడు ఎవరో, ఎవరి పాపం పండిందో ఎన్నికల్లో ప్రజలే చెప్పారు కదా జగన్.!

-మంత్రి నారా లోకేశ్



-జగన్ ప్రతి మాటలోనూ ఫ్రస్ట్రేషన్ కనిపిస్తోందన్న నారా లోకేశ్.

-మొన్నటి ఓటమి భయం ఇంకా వెంటాడుతున్నట్టుందని ఎద్దేవా.?

# జగన్‌కు ఇంకా తత్వం బోధపడలేదు..

ఇంకా తానే సీఎం అనుకుంటున్నారేమో..?

-ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

-జగన్ తీరును పవన్ తీవ్రంగా తప్పుబట్టారు.

-నెల రోజుల్లోనే ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.



2లో

## సొంత బాబాయ్ హత్యకు గురైతే ధర్నా చేయలేదేం జగనన్న.?

-జగన్ పై మండిపడ్డ షర్మిల.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మదనపల్లి అగ్నిప్రమాద ఘటనపై చంద్రబాబు సీరియస్.!

మదనపల్లె సబ్ కలెక్టర్ గా నూతన సబ్ కలెకర్ట్ బాధ్యతలు చేపట్టడానికి కొన్ని గంటల ముందు జరిగిన ఈ ఘటనపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయ్నుడు సైతం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంపై చాలా సీరియస్ అయ్యారు. అసలు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిజంగా అగ్నిప్రమాదం జరిగిందా, కుట్ర పూరితంగా కావాలనే కార్యాలయానికి నిప్పంటించారా అనే అంశంలో విచారణకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

సబ్ కలెక్టర్ ఆఫీసులో అగ్నిప్రమాదం, సీఎం చంద్రబాబు సీరియస్, హెలికాప్టర్ లో డీజీపీ

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనను కూటమి ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఉద్దేశ్య పూర్వకంగా ప్రభుత్వ భూములకు సంబంధించి కీలక ఫైల్స్ దగ్ధం చేశారనే ఆరోపణలపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. వెంటనే ఘటనా స్థలానికి హెలికాప్టర్‌లో వెళ్లాలని డీజీపీని ఆదేశించారు అంటే మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎలాంటి పత్రాలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

మదనపల్లి సబ్ కలెక్టరేట్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఆదివారం రాత్రి సుమారు 11.24 గంటల సమయంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆఫీసులోని అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో దాదాపు 20కి పైగా కంప్యూటర్లు, పలు కీలకమైన ఫైళ్లు దగ్ధమయ్యాయి. సమాచారం అందిన తరువాత అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని రెండు ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తీసుకుచ్చారు.

అయితే విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు అధికారులు అంచానా వేస్తున్నారు అయితే కావాలనే సబ్ కలెక్టర్ కార్యాలయానికి నిప్పంటించారని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. 25కు పైగా కీలక రన్నింగ్స్ ఫైల్స్ దగ్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదాన్ని చంద్రబు నాయుడు ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.

ఈ అగ్నిప్రమాదంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సీసీటీవీ కెమెరాలు కూడా కాలి బూడిద అయ్యాయని వెలుగు చూసింది సీసీ కెమెరాలకు ఏర్పాటు చేసిన సీడీఆఱ్ ను పోలీసులు స్వాదీనం చసుకుని నిపుణులతో దానిని పరిశీలిస్తున్నారని తెలిసింది తిరుపతి, చిత్తూరు నుంచి వచ్చిన ప్రత్యేక టీమ్ అధికారులు అగ్నిప్రమాదం ఎలా జరిగింది అని ఆరా తీస్తున్నారు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫోరెన్సిక్ నిపుణులతో ఆధారాలు సేకరిస్తున్నారని తెలిసింది.

## జగన్‌కు ఇంకా తత్వం బోధపడలేదు..

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 22:
ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్?కు ఇంకా తత్వం బోధపడినట్లు లేదని కూటమి శాసనసభ పక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. నెల రోజుల్లోనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూపు తగాదాకు రాజకీయ రంగు పులిమి అవాస్తవాలు చెప్తూ కుట్రలకు తెరలేపుతున్నాడని పవన్ కల్యాణ్ ఆక్షేపించారు.

సభలోకి వచ్చే ముందు పోలీసులతో గొడవ, గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగలమని ఎమ్మెల్యేలు రెచ్చకొట్టడం అతని అహంకార ధోరణికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఎల్లకాలం అధికారంలో కొనసాగుతానని భ్రమ నుంచి ప్రజలు బయట పడేసినా ఇంకా తానే సీఎం అనుకుంటున్నాడేమోనని ఎద్దేవాచేశారు. రాష్ట్ర అభివృద్ధికి కోసం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా చంద్రబాబుకు తాను ,జనసేన పార్టీ నూటికి నూరు శాతం సహకరిస్తుందని స్పష్టం చేశారు.

## శిశుపాలుడు ఎవరో, ఎవరి పాపం పండిందో ఎన్నికల్లో ప్రజలే చెప్పారు కదా జగన్.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 22:
ఈ 50 రోజుల పాలనలో అన్నింటా విఫలమైన కూటమి ప్రభుత్వం భయపడుతోందని, ప్రభుత్వం వేసే ప్రతి అడుగులో భయం కనిపిస్తోందని... చంద్రబాబు ఎంతగా భయపడుతున్నాడంటే బడ్జెట్ కూడా ప్రవేశపెట్టలేకపోతున్నాడని జగన్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు.

తాజాగా, మంత్రి నారా లోకేశ్ కూడా జగన్ పై విరుచుకుపడ్డారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ గారికి ఇంకా తత్వం బోధపడినట్టు లేదని ఎద్దేవా చేశారు. "ఈ 50 రోజుల ప్రభుత్వంలో మేం భయంతో ఉండడం కాదు... ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల బాధ్యతతో ఉన్నాం. మీరే ఇంకా భ్రమల్లో ఉన్నారు. అధికారం దూరమైందన్న బాధ, అక్రమార్జన ఆగిపోయిందన్న ఆవేదన, ఉనికిని చాటుకోలేకపోతున్నామనే మీ నిస్పృహ, ఫేక్ రాజకీయం పండడం లేదనే ఫ్రస్ట్రేషన్, ప్రజల్లో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే ఉక్రోషం... మీ మాటల్లో, మీ చేష్టల్లో, మీ కుట్రల్లో అడుగడుగునా కనిపిస్తున్నాయి. జగన్ గారూ, మీరు ఓ విషయం గుర్తించాలి. ప్రతిపక్ష హోదా కూడా రాని స్థాయిని మీకు కట్టబెట్టింది ప్రజలు. దానికి కారణాలు ఇప్పటికైనా తెలుసుకోండి, వాస్తవాలు అంగీకరించండి. జగన్ ఇంకా ఇలాగే వ్యవహరిస్తుంటే, తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న చందంగా ఉంటే... మొన్న ఎన్నికల్లో 151లో 5 మాయం అయ్యింది, ఇప్పుడు 11లో ఒకటి మాయం అవుతుంది. శిశుపాలుడు ఎవరో, ఎవరి పాపం పండిందో మొన్న ప్రజలే తేల్చిచెప్పారు. ఐదేళ్ల పాటు మీరు సాగించిన విధ్వంసాన్ని 50 రోజుల్లోనే మా కూటమి ప్రభుత్వం తుడిచివేయలేదంటూ మీరు చేసే విషప్రచారం ప్రజామోదం పొందదు. ఇక భయం గురించి అంటారా... ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించిన మాకెందుకు భయం? ఎవరిని చూసి భయం? మీ తీరు చూస్తుంటే మొన్నటి ఓటమి భయం మిమ్మల్ని తీవ్రంగా వెంటాడుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది" అని నారా లోకేశ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## సొంత బాబాయ్ హత్యకు గురైతే ధర్నా చేయలేదేం జగనన్న.?

**అమరావతి** ఆంధ్ర ప్రగతి **జూలై 22:**
ఆంధ్రప్రదేశ్ లో హత్యా రాజకీయాలపై దేశ రాజధానిలో వైసీపీ ధర్నా చేస్తుందంటూ మాజీ సీఎం జగన్ చేసిన ప్రకటనపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టేందుకే జగన్ ఢిల్లీకి వెళుతున్నారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఎన్నిసార్లు ఢిల్లీలో ధర్నా చేశారని నిలదీశారు. ఏపీకి ప్రత్యేక హోదా అంశాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడలేకపోయారని మండిపడ్డారు. ఈమేరకు సోమవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో షర్మిల మీడియాతో మాట్లాడారు.'వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు.. సొంత బాబాయ్ హత్యకు గురైతే ధర్నా చేయలేదేం? హంతకులతో ఇప్పటికీ భుజాలు రాసుకుంటూ తిరుగుతూ సొంత చెల్లెళ్లకే వెన్నుపోటు పొడిచారు. ఐదేళ్ల పాలనలో ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఏనాడైనా ధర్నా చేశారా? మరి ఇప్పుడు ఎందుకు ధర్నాలు? అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రత్యేక హోదా ఊసే లేకుండా చేశారు. పోలవరం ప్రాజెక్టును, కడప, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలను పట్టించుకోలేదు, మూడు రాజధానుల పేరుతో ప్రజలను గందరగోళానికి గురిచేశారు. వీటన్నిటిపై ఏనాడూ ధర్నా చేయలేదు కానీ మీ పార్టీ కార్యకర్త చనిపోతే ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తారా? అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా తప్పించుకునేందుకే ఈ ఎత్తు వేశారు. మీ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నదే 11 మంది, ఉన్న ఆ కొద్దిమందైనా అసెంబ్లీలో చర్చలో పాల్గొనరా? ప్రజావ్యతిరేక బిల్లులపై పాలకపక్షంతో కొట్లాడే అవసరం మీకు లేదనుకుంటున్నారా' అంటూ జగన్ ను షర్మిల నిలదీశారు.

# మన దేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయం

**-డోన్ ఆర్డిఓ బి మహేశ్వర్ రెడ్డి. -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ.**

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 22:** జూలై 22 న మన దేశ త్రివర్ణ పతాకం మన భారత రాజ్యాంగ పరిషత్ లో ఆమోదించిన దినోత్సవం సందర్బంగా

డోన్ పట్టణం సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మన భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యగారు రూపొందిచిన మన దేశ త్రివర్ణ పతాకం భారత రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన దినోత్సవం సందర్బంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.

ఈ సందర్బంగా డోన్ ఆర్డిఓ బి.మహేశ్వర్ రెడ్డి, సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను,శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డోన్ ఆర్డిఓ బి మహేశ్వర్ రెడ్డి,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జూలై 22న జాతీయ జెండా దినోత్సవాన్ని పాటిస్తారు. ప్రతి పౌరుడు దేశభక్తి పెంపొందించుకోవాలని డోన్ ఆర్డిఓ బి. మహేశ్వర్ రెడ్డి తెలిపారు.



పింగళి వెంకయ్య ఆగష్టు 2, 1878 జన్మించారు.స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త. అతను 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు.19 ఏళ్ల వయసులో దేశభక్తితో దక్షిణాఫ్రికాలో జరుగుతున్న బోయర్ యుద్ధంలో ఉత్సాహంగా పాల్గొన్నాడు. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీనికలిశాడు.గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. పింగళి వెంకయ్య భారత జాతీయోద్యమంలోని వివిధ ఘట్టాలలోపాల్గొన్నాడు. వందేమాతరం, హోమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్ర పోషించిన మహానుభావులు. శ్రీ పింగళి వెంకయ్య జూలై 4, 1963 దివంగతులైనారు. ఇలాంటి మహానుభావులను అనుసరించి వారి ఆశయాలను కొనసాగించాలని డోన్ ఆర్డిఓ బి. మహేశ్వర్ రెడ్డి, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# చంద్రబాబు విజనరీ నాయకుడు ..

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 22:
విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు నష్టం ఏర్పడిందని, ఆంధ్రప్రదేశ్ సమ్మిళిత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ పేర్కొన్నారు. శాసనసభ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. కొత్తగా ఎన్నికైన సభ్యులకు ధన్యవాదాలు, కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు.

చంద్రబాబు విజనరీ నాయకుడు అని, 2014లో ఏపీ అభివృద్ధికి ఆయన తీవ్రంగా కృషిచేశారని గవర్నర్ గుర్తు చేసుకున్నారు. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రంలో పెట్టుబడుల వరద కొనసాగిందన్నారు. అనేక సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చాయని, రాజధాని నిర్మాణానికి చంద్రబాబు ఎంతో కృషిచేశారని కొనియాడారు. 2019లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అన్ని రంగాలు నష్టాలు చవిచూశాయన్నారు. చంద్రబాబు హయాంలో వచ్చిన పెట్టుబడిదారులు వెనక్కి మళ్లారని తెలిపారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లిందని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొన్నారని, మార్పు కావాలని ప్రజలు ఆకాంక్షించారన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత సభ్యులపై ఉందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అశాస్త్రీయంగా విడదీశారన్న గవర్నర్, భాగస్వాములతో చర్చలు చేయకుండా విభజించారన్నారు. ఉమ్మడి ఏపీ విభజన రాష్ట్ర ప్రజల హృదయాల్లో మాయని మచ్చగా మిగిలిందని తెలిపారు. రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ వల్ల అల్లకల్లోలం ఏర్పడిందన్న గవర్నర్, రాష్ట్ర ప్రజలు సుదీర్ఘకాలం అభివృద్ధి పురోగతికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.విభజన చట్టం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తగినంత పరిహారం ఇవ్వలేదన్న గవర్నర్, ఆస్తులు, అప్పుల పంపిణీలో అసమానతలు ఉన్నాయన్నారు. అశాస్త్రీయ విభజన వల్ల 46 శాతం వనరులు మాత్రమే వారసత్వంగా వచ్చాయని, రాజధాని హైదరాబాద్‌ను కోల్పోవడం వల్ల ఆర్థిక నష్టం జరిగిందని చెప్పారు. ఉన్నత విద్యాసంస్థలు కోల్పోయామన్న గవర్నర్, భారీ రెవెన్యూ లోటు వారసత్వంగా వచ్చిందని తెలిపారు. ప్రాంతం ఆధారంగా ఆస్తులు, వినియోగం ఆధారంగా విద్యుత్ పంపిణీ చేశారని, ఎలాంటి ఆధారాలు లేకుండా విద్యాసంస్థలు విభజించారన్నారు.

ఉమ్మడి ఏపీలో తలసరి ఆదాయం లక్షా 6 వేల 176 కోట్లు ఉండేదని, విభజిత ఏపీలో తలసరి ఆదాయం 93 వేల 121 కోట్లకు పడిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్ర విభజన వల్ల ప్రతికూల ప్రభావం పడిందన్న గవర్నర్, అపరిష్కృత సమస్యల వల్ల సవాళ్లు వచ్చాయన్నారు. విభజన వల్ల ఏర్పడిన సంక్షోభాన్ని చంద్రబాబు ప్రభుత్వం అవకాశంగా మలచుకుందని, సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు ప్రభుత్వం పునాది వేసిందని కొనియాడారు. సముద్ర తీరం, నౌకాశ్రయ ఆధారిత అభివృద్ధిపై, తయారీ కార్యకలాపాలకు అవసరమైన వాతావరణంపై చంద్రబాబు ప్రభుత్వం దృష్టి సారించిందని స్పష్టం చేశారు.2014-19 మధ్య కాలంలో అభివృద్ధి, సంక్షేమం మధ్య స్పష్టమైన సమతుల్యం ఉందన్న, గోదావరి, కృష్ణా నదుల అనుసంధానంతో పట్టిసీమ రికార్డు సమయంలో పూర్తయిందని తెలిపారు. ఏడాది సమయంలోనే చంద్రబాబు ప్రభుత్వం పట్టిసీమ పూర్తిచేసిందని, చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తయిందని గుర్తు చేశారు. ఇతర నీటిపారుదల ప్రాజెక్టులకు చంద్రబాబు ప్రాధాన్యత ఇచ్చారన్న గవర్నర్, కరవు నివారణ చర్యలు, రియల్‌టైమ్ గవర్నెన్స్ చేపట్టారని పేర్కొన్నారు. భూసేకరణ ద్వారా అమరావతి ప్రాంత అభివృద్ధి చేశారని, కొత్త సచివాలయం, శాసనసభ భవన నిర్మాణం చేశారని తెలిపారు. చంద్రబాబు దూరదృష్టి నాయకత్వం వల్లే 2014-19 మధ్య అభివృద్ధి సాధ్యమైందన్నారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పరిపాలన అందించాలి.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 22:
ప్రజలు మనపై ఎంతో నమ్మకం పెట్టుకుని అధికారం మన చేతిలో పెట్టారు. ప్రజల ఆ నమ్మకాన్ని మనం నిలబెట్టేలా పాలన అందించాలి...నడుచుకోవాలి.

గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తిగా నాశనం చేసింది. ఆర్థిక శాఖ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ఏ రాష్ట్రంలోనూ ఈ పరిస్థితి ఉండి ఉండదు.కనీసం అత్యవసర పనులకు కూడా నిధులు ఖర్చు చేయలేని పరిస్థితికి ఖజానాను తీసుకువెళ్లారు.గత ప్రభుత్వ అసమర్థ, విధ్వంస నాయకత్వం కింద అధికారులు గాడి తప్పారు, వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి.మన ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు, సమస్యలు ఉన్నాయి...అవన్నీ పరిష్కరించుకుంటూ సంక్షేమం, అభివృద్ధి అందించాలి.నాడు ప్రజాస్వామ్యం అనేది లేకుండా పాలన చేశారు. పవన్ కళ్యాన్ విశాఖ వెళితే అక్కడ అడ్డుకున్నారు. అక్రమంగా నన్ను జైల్లోపెట్టిన సందర్భంలో పరామర్శకు వస్తుంటే కూడా అడ్డుకున్నారు. ప్రతిపక్ష నేతగా నాడు ఎక్కడికి వెళితే అక్కడ ఆటంకాలు సృష్టించారు. నేను ఎక్కడికి వెళితే అక్కడ ఆపారు. 5 ఏళ్లు జగన్ ప్రభుత్వం చేయని అరాచకం అంటూ లేదు.అయినా నాడు జగన్ చేసినట్లు మనం చేయకూడదు. వాళ్లు రాష్ట్రాన్ని దోచుకోవడానికి వచ్చారు. దోచుకున్నారు. వెళ్లిపోయారు. మనం రాష్ట్రాన్ని నిలబెట్టడానికి, ప్రజలకు మంచి చేయడానికి వచ్చాం.నాడు అత్యంత పాశవికంగా వివేకా హత్య....హత్య చేసి టీడీపీ వాళ్లపై తోసేశారు.వివేకా హత్యపై ఎన్ని డ్రామాలు ఆడారో మనం చూశాం.

తప్పులు చేసి తప్పించుకోవడంలో వాళ్లు అరితేరారు. తాజాగా మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీస్ లో ఫైళ్ల దగ్ధం ఘటన అందుకు ఉదాహరణ

మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీసులో అసైన్డ్ భూములు, 22 ఎ భూముల వివరాలు ఉన్న ఫైల్స్ తగలబడ్డాయి. ఇది అగ్నిప్రమాదం అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కానీ అనేక అనుమానాలు ఉన్నాయి.

ఉదయం విషయం తెలిసిన వెంటనే హుటాహుటీన డీజీపీని నేను అక్కడికి పంపాను. విచారణ వేగవంతం చేయాలని ఆదేశించాను.

మదనపల్లి ఘటన చూశాక...అడ్మినిస్ట్రేషన్ ఎలా ఉంది..ఎంత పతనం అయ్యిందనేది స్పష్టం అవుతుంది.

వ్యవస్థలు, అధికారుల్లో ఒక నిర్లిప్తత వచ్చింది. అందుకే అధికారులకు గట్టి ఆదేశాలు ఇచ్చి ఉరుకులు పెట్టించాను.

వైసీపీ ఫేక్ ప్రచారం ఎలా చేస్తుంది అనడానికి వినుకొండ హత్య మరో ఉదాహరణ

వినుకొండలో వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యపై జగన్ ఏకంగా రాష్ట్రపతి పాలన పెట్టాలి అంటున్నాడు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో చాలా గట్టిగా ఉంటాం. ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానం లేదు. ఏ పార్టీ వాళ్లు అయినా సరే లా అండ్ ఆర్డర్ తమ చేతుల్లోకి తీసుకుంటే మాత్రం సహించేది లేదు.మన వైపు నుంచి ఎవరైనా చిన్న తప్పు చేసినా ఉపేక్షించేంది లేదు. రాష్ట్రంలో వారసత్వంగా వచ్చిన హంసను తుదముట్టించాలి. జీరో క్రైం ఉండాలి. నేను 53 రోజులు జైల్లో ఉన్నా...నా కెంత బాధ ఉండాలి. అయినా సరే కక్ష సాధింపు రాజకీయాలు వద్దు.

తప్పు చేసినవారిని చట్ట ప్రకారం శిక్షిద్దాం. అంతే తప్ప రాజకీయ కక్ష సాధింపులు వద్దు

ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతినేలా ఒక్కరు కూడా వ్యవహరించవద్దు.మూడు పార్టీల ఎమ్మెల్యేలు, నేతలు ఈ విషయంలో స్పష్టంగా ఉండాలి. ఎ ె ల రోజుల పాలనలోనే సంక్షేమ పథకాలు ప్రారంభించాం...చేసిన పనులు ప్రజలకు వివరించాలి. భవిష్యత్ లో ఏం చేస్తామో వారికి చెప్పి నమ్మకం కల్పించాలి. ప్రతి నెలా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు పింఛన్ల పంపిణీలో పాల్గొనాలి. పవన్ కళ్యాన్ కోరినట్లుగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రోడ్లు దారుణంగా ఉన్నాయి. పెద్ద ఎత్తున మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది.

ముందు పాత్ హోల్స్ పూడ్చే పని చేపట్టాల్సిన అవసరం ఉంది. దీనికి 250 నుంచి రూ.300 కోట్లు ఖర్చు అవుతుంది. కాస్త వర్షాలు తగ్గిన వెంటనే దీనిపై దృష్టిపెడదాం. డిల్లీ పర్యటనలో రాష్ట్ర పరిస్థితులు కేంద్రానికి వివరించాం. రాష్ట్రానికి సాయం చేసే విషయంలో వాళ్లు సానుకూలంగా ఉన్నారు.మూడు పార్టీల నేతలు కలిసి పనిచేయాలి. ఎవరి సెంటిమెంట్ దెబ్బతినకుండా చూడాలి.

ఉచిత ఇసుక ఇచ్చాం....దాన్ని సక్రమంగా అమలు అయ్యేలా చూడాలి. మనపై ఇసుక విషయంలో చిన్న విమర్శ రాకుండా ఉండాలి. ఈ విషయంలో మళ్లీ మళ్లీ చెపుతున్నా మన పార్టీ నేతలు ఎవరు ఈ విషయంలో వేలు పెట్టినా అంగీకరించేది లేదు. ఉ చి తా ఇసుక విధానం పక్కాగా అమలు కావాలి. క్వారీల్లో ఇసుక తవ్వకం, రవాణా ఖర్చులు, సీనరేజ్ మాత్రమే వసూలు చేస్తాం. ఈ విషయంలో మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు చేతులు పెట్టొద్దు. మనది ప్రజా ప్రభుత్వం...డాబు దర్పం అహంకారం వద్దు. సింపుల్ గా ఉందాం...ప్రజలతో కలిసి పనిచేద్దాం.

నా కోసం ట్రాఫిక్ నిలపవద్దు అని అధికారులకు చెప్పాను. ఈ విషయంలో ట్రాఫిక్ చూసుకుని ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాను. మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా అది పాటించాలి.సైరన్లు, భారీ కాన్వాయ్ లు, హడావుడితో ప్రజలకు అసౌకర్యం కలగకూడదు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకూడదు.

అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ ను ఎమ్మెల్యేలు అంతా సద్వినియోగం చేసుకోవాలి. ఉదయం 9 నుంచి 10 వరకు ప్రశ్నోత్తరాలు జరిగేలా చూద్దాం. ఎమ్మెల్యేల నుంచి ప్రభుత్వానికి సూచనలు రావాలి...క్షేత్రస్థాయి పరిస్థితులు మా దృష్టికి తీసుకురండి. 2029 ఎన్నికల్లో గెలవాలి అనే లక్ష్యంతో నేటి నుంచే మీరు అంతా పనిచేయాలి.

వికసిత్ భారత్ విజన్ 2047 అని ప్రధాని అన్నారు. మనం విజన్ వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ అని విజన్ సిద్ధం చేస్తున్నాం.

మీ నియోజకవర్గ అభివృద్ధికి కూడా ఒక ప్లాన్ సిద్ధం చేసుకోండి. ప్రణాళికతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

# ప్రజా ఫిర్యాదులను మనసు పెట్టి పరిష్కరించండి

## -పిజిఆర్ఎస్ కు 201 ఫిర్యాదులు. - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 22:**
ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్వీకరించిన ప్రజా ఫిర్యాదులను మనసు పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా నలుమూల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. డిఆర్ఓ ఎ.పద్మజ, జిల్లా అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి ప్రతి ఫిర్యాదును మనసు పెట్టి పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. మండల పరిధిలో శాఖల సమన్వయ లోపం వల్లే జిల్లా కేంద్రానికి అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని... డివిజనల్, మండల స్థాయి సిబ్బందితో సమస్యలను ఎందుకుకు పరిష్కరించలేకపోతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. ఫిర్యాదుదారుడు ఇచ్చిన అర్జీని కూడా చదవలేని స్థితిలో కొంతమంది అధికారులు ఉన్నారని... ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా అధ్యయనం చేసుకొని పరిష్కార మార్గం చూపాలన్నారు. వానాకాలంలో వచ్చే వ్యాధులపై దృష్టి సారించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వర్షాలు కొనసాగుతున్నందున జలమయమవుతున్న లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. తాను తనిఖీలు నిర్వహించిన ప్రాంతాల్లో పారిశుధ్య లోపాలున్నట్లు గమనించానని పంచాయతీ అధికారులు, ఎంపీడీఓలు, మునిసిపల్ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని చెత్తను డంప్ యార్డులకు తరలించాలన్నారు.

పరిపాలనకు సంబంధించిన అన్ని దస్త్రాలు ఈ ఆఫీస్ ద్వారానే సర్క్యులేట్ కావాలని జిల్లా అధికారులను ఆమె ఆదేశించారు. 102 లోకాయుక్త కేసులు, 150 హైకోర్టు కేసులు ఏ ఏ కారణాల వల్ల పెండింగ్లో ఉన్నాయని సంబంధిత వివరాలన్నింటినీ వచ్చే సోమవారానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీరు కలుషితమై సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో పాటు ఓఆర్హెచ్ఎస్ ట్యాంకులను శుభ్రం చేసి తగు మోతాదులో క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్యాంకులను శుభ్రం చేసిన తేదీలను అందరికీ కనపడేటట్లు ప్రదర్శించాలన్నారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై సమగ్ర నివేదికలను 3 రోజుల్లో ఇవ్వాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద 6000 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించే దిశలో చర్యలు తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో 90 శాతానికి పైగా రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులే వస్తున్నాయన్నారు. మండల సర్వేయర్లు, వీఆర్వోల పైన అత్యధికంగా ఫిర్యాదులు రావడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

### పిజిఆర్ఎస్ లో స్వీకరించిన కొన్ని సమస్యలు

1) గోస్పాడు మండల నివాసి ప్రసాద్ తాను వికలాంగుడనని మెడికల్ పెన్షన్ మంజూరు నిమిత్తం జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకోగా మంజూరు కోసం చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు.
2)ఆత్మకూరు మండల వాస్తవ్యుడు షేక్ మహమ్మద్ షరీఫ్ కు వృద్ధాప్య పించన్ గతంలో నెల నెలా వచ్చేదనీ ప్రస్తుతం ఏ అకారణంగా పింఛన్ రద్దు చేశారని....జీవనం కష్టంగా ఉందని పించన్ ను పునరుద్ధరించి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
3) బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన మద్దిలేటి తనకు సర్వే నంబర్ 360/3 లో 0.52 మరియు 360/2A లో 1.85 ఎకరాల భూములకు ఆన్లైన్ పాస్ పుస్తకాలు ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
4)ఆళ్ళగడ్డ మండలానికి చెందిన బాలనాగమ్మ తన ఆధార్ కార్డులో 112 సంవత్సరాలు అని తప్పుగా నమోదైందని... దీంతో నాకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు రావడం లేదని నా ఆధార్ కార్డులో వయస్సును సరిచేయించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. ఇక ఈ కార్యక్రమంలో 201 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్-ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఫెయిల్యూర్ అయిన ఈవీఎంలు బెంగళూరుకు తరలింపు

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 22: సార్వత్రిక ఎన్నికలకు కోసం వచ్చిన ఈవియంలలో ఫెయిల్యూర్ అయిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను సోమవారం రోజున బెంగళూరుకు తరలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం టెక్కె మార్కెట్ యార్డ్ లో భద్రపరిచిన ఈవీఎం గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫెయిల్యూర్ అయిన ఈవీఎంలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బెంగళూరు బెల్ కంపెనీ నుండి వచ్చిన ఈవీఎంలలో ఫెయిల్యూర్ అయిన 435 ఈవీఎంలను బెంగళూరుకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. కమీషనింగ్ లో డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు 194, మాక్ పోల్ డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు 111, రిజర్వ్ లో ఉన్న ఈవీఎంలు 51, ఫస్ట్ లెవెల్ చెక్ లో పనిచేయని ఈవీఎంలు 78, ట్రైనింగ్లో డిఫెక్ట్ వచ్చిన ఒక ఈవియం వెరసి మొత్తం 435 ఈవీఎంలను స్కాన్ చేయడం పూర్తయిందని వీటన్నింటినీ బెల్ కంపెనీ, బెంగళూరుకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. సాంకేతిక లోప కారణంగా పనిచేయని 75 కంట్రోల్ యూనిట్లు, 165 వివి ప్యాట్లు, 195 బ్యాలెట్ యూనిట్లు మొత్తం కలిపి 435 ఈవీఎంలను సోమవారం బెల్ కంపెనీ, బెంగళూరుకు తరలిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎ. పద్మజ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులైన కాంగ్రెస్ తరపున రియాజ్ భాష, బిజెపి తరపున కె. చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి తరపున శివరాంరెడ్డి, వైసిపి తరపున సాయిరాం రెడ్డి, సిపిఎం తరపున నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమానికి 115 ఫిర్యాదులు.

## -విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం.

### -ఫిర్యాదులు పునరావృతం కాకుండా చట్ట పరిధిలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు.: -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా .




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 22: నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 115 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు మొదలగునవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర, తాలూకా ఇన్స్పెక్టర్ దస్తగిరిబాబు పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డ్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి

## -జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 22:
ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్న తరుణంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లా ప్రజలకు కొన్ని హెచ్చరికలు సూచనలు జారీ చేశారు. మీకు క్రెడిట్ కార్డ్ ఉందా.! మీకు క్రెడిట్ కార్డ్ విషయమై ఎవరైనా ఫోన్ చేస్తున్నారా? అయితే మీరు సైబర్ క్రైమ్ నేరగాళ్ల బారిన పడే అవకాశం ఉంది , జాగ్రత్త వహించండి. క్రెడిట్ కార్డ్ ఆధారంగా చేసుకొని సైబర్ నేరగాళ్ళు కొత్త తరహా మోసంతో ప్రజల సొమ్మును కొల్లగట్టడం మొదలు పెట్టారు. ఈ తరహా మోసంలో సైబర్ నేరగాళ్లు మొదట మిమ్మల్ని తాము బ్యాంక్ వారమని ఫోన్ కాల్ ద్వారా సంప్రదిస్తారు.

మీకు ఇన్సూరెన్స్ యాడ్ చేశారని, ప్రతి నెలా మీ అకౌంటు నుండి ఈఎంఐ కట్ అవుతుంది అని చెప్తారు మరియు మీరు ఇన్సూరెన్స్ చేయకపోతే, దానిని డి ఐ యాక్టివేట్ చేయాలని చెబుతారు. అప్పుడు మనం ఇన్సూరెన్స్ ని డి ఆక్టివేట్ చేయటానికి సైబర్ నేరగాళ్ళు చెప్పిన విధముగా చేస్తే డి ఆక్టివేట్ చేస్తామని నమ్మిస్తారు. అటు పిమ్మట మీకు ఒక అప్లికేషన్ లేదా లింక్ ఫైల్ ని పంపిస్తారు, దానిని ఓపెన్ చేసి క్రెడిట్ కార్డ్ వివరాలను నమోదు చేయమని చెప్తారు మరియు మీ యొక్క క్రెడిట్ కార్డ్ వివరాలను అడుగుతారు. మీరు సైబర్ నేరగాళ్ల మాటలను నమ్మి మీరు అప్లికేషన్ ఫైల్ లేదా లింక్ ను ని ఓపెన్ చేసి మీ యొక్క క్రెడిట్ కార్డ్ వివరాలను అనగా మీ యొక్క కార్డు పై ఉన్న 16 అంకెలను, సి వి వి మరియు ఎక్స్పైరీ డేట్ వివరాలు సైబర్ నేరగాళ్ళకి తెలపగానే నేరగాళ్లు వాటిని వినుయోగించుకొని వారికి అవసరం ఉన్న వస్తువులను ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేస్తారు.

ఇటీవల ఈ తరహా మోసంతో సైబర్ నేరగాళ్లు చాలా మందిని మోసం చేయడం జరుగుతుంది. కావున తమ యొక్క కార్డు వివరాలను ఎవ్వరికీ కూడా వెల్లడించకండి. ఏ బ్యాంక్ అధికారి కూడా మీ యొక్క కార్డువివరాలను అడగరు.

మీ యొక్క మీ క్రెడిట్ మరియు డెబిట్ కార్డ్ యొక్క వివరాలను ఎవ్వరికీ కూడా వెల్లడించకండి.

మీకు వచ్చిన ఓటిపి లను ఎవరికి చెప్పకండి.


మీకు ఏ బ్యాంక్ వారు ఫోన్ చేసి మీ యొక్క వ్యక్తిగత వివరాలు అడిగినా చెప్పకండి.

మీకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ యొక్క వ్యక్తిగత వివరాలు అడిగితే వెంటనే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి. వీ ు ం ు ఎటువంటి ఏపీకే ఫైల్ ను ఓపెన్ చేయకండి.

మీరు సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోతే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి గాని నంద్యాల జిల్లా సైబర్ క్రైమ్ ఆఫీస్ నంబర్ 9154987034 కు గాని తెలియజేసి సహాయం పొందవచ్చు.

# విద్యుత్ ప్రమాదానికి గురై , తీవ్రంగా గాయపడిన శ్రీనివాసులు కుటుంబాన్ని ఆదుకోవాలి

## -ప్రమాదానికి ముఖ్య కారణం ఎల్.సి తీసుకోకపోవడమే.!



ఆంధ్ర ప్రగతి పాణ్యం జులై 22:
పాణ్యం మండలం పాణ్యం గ్రామానికి చెందిన ఓజ శ్రీనివాసులు గత 15 సంవత్సరాల నుండి పాణ్యం సబ్ స్టేషన్ లో కాంట్రాక్ట్ కార్మికునిగా పనిచేస్తున్నాడనీ , నిన్నటి దినం పిన్నాపురం గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని తెలియడంతో పిన్నాపురం గ్రామానికి చెందిన కంప్లైంట్ దారునితో కలిసి 11కేవీ ఎలక్ట్రికల్ పోల్ ఎక్కడంతో విద్యుత్ తీగలు తగిలి శ్రీనివాసులు స్థంబంపై నుండి క్రింద పడి తీవ్రగాయాలయ్యాయనీ , దీనికి ప్రధాన కారణం ఎల్.సీ తీసుకోకపోవడమే ప్రధాన కారణమని తక్షణమే దీనికి ప్రధాన కారణమైన కరెంట్ ఏఈ పుల్లయ్య , లైన్ మెన్ ను సస్పెండ్ చేయాలని కోరుతూ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ , ఆర్వీఎఫ్ , సమాజ్ వాదీ పార్టీ నేతలు స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహాశీల్దార్ ఫణికుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామినేని రాజునాయుడు, సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ , ఆర్వీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రవీంద్రనాధ్ , బత్తిని ప్రతాప్ లు మాట్లాడుతూ పాణ్యం విద్యుత్ స్టేషన్ లో కాంట్రాక్ట్ ఉద్యోగి శ్రీనివాసులు తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్నాడనీ , ఎల్.సీ తీసుకోకపోవడం విధులలో నిర్లక్ష్యం వహించిన విద్యుత్ ఏఈ పుల్లయ్య , లైన్ మెన్ లను విధుల నుండి తొలగించాలన్నారు. అలాగే అధికారులు వారి కుటుంబానికి ధైర్యాన్ని నింపుతూ అధికారులు ఆదుకొని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎఫ్ డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ నాయక్ , పిన్నాపురం నాయుడు , బండారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా నూతన ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన బొజ్జా దశరథరామిరెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 22:
నంద్యాల జిల్లాకు నూతన ఎస్పీ గా బాద్యతలు చేపట్టిన అధిరాజ్ సింగ్ రాణాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి. బొజ్జా దశరథరామిరెడ్డి నేతృత్వంలో సమితి నాయకులు సోమవారం ఎస్పీ ని కలిసారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, సమస్యలు వాటి పరిష్కారాలతో విశ్లేషణాత్మకంగా వివరణలతో కూడిన "నీటి అవగాహనే రాయలసీమకు రక్ష" పుస్తకాన్ని ఈ సందర్భంగా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా కి దశరథరామిరెడ్డి అందచేసారు. ఎస్పీ ని కలిసిన బృందంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, మహమ్మద్ పర్వేజ్, భాస్కర్ రెడ్డి, పట్నం రాముడు, సుబ్బారెడ్డి, కొమ్మా శ్రీహరి, రాఘవేంద్రగౌడ్, నిట్టూరు సుధాకర్ రావు వున్నారు.


# గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు అందించండి

**-ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 22:
గిరిజన ఆశ్రమ పాఠశాల, గురుకుల రెసిడెన్షియల్ లో మెడికల్ క్యాంపు నిర్వహించాలి.
రాష్ట్రంలో వర్షాలు ఎక్కువగా పడడం వల్ల, గిరిజనులకు విష జ్వరాలతో గిరిజనులు బాధపడుతున్నారని, వాతావరణం దృశ్య ఉంచుకొని గిరిజన ప్రాంతాల్లో, గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని సోమవారం నంద్యాల జిల్లా శానిటరీ హాల్లో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ జిల్లా కలెక్టర్ శ్రీ రాజకుమారి గణయ గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో రాజు నాయక్ మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా గిరిజన ప్రాంతాల్లో, తండాల్లో, ఎరుకల ఎస్టీ కాలనీలో వర్షాకాలం మొదలైనందున వాతావరణం సరిగా లేకపోవడంతో చాలామందికి విష జ్వరాలు వచ్చి చాలామంది బాధపడుతున్నారు. సరైన వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఆశ్రమ పాఠశాల, గిరిజన గురుకుల రెసిడెన్షియల్, గిరిజన బాలికల వసతి గృహాల్లో విష జ్వరాలు వస్తున్నాయి. ప్రతి ఒక్క పాఠశాలలో ప్రభుత్వం ద్వారా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని కోరారు. చాలామందికి కలుషిత నీటి వల్ల అతిసార వ్యాధి కూడా వ్యాపించింది. అదేవిధంగా వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం లేకనే చాలామంది విద్యార్థులు అస్వస్థకు గురై బాధపడుతున్నారని కలెక్టర్కు తెలియజేశారు. మొన్న తిరుపతి గురుకుల రెసిడెన్షియల్ లో 150 మంది పైగా అస్వస్థకు గురైన విషయం తెలిసిందే. గత సంవత్సరం నరవాడ గురుకుల రెసిడెన్షియల్ లో ఇదే పరిస్థితి జరిగిందనీ కలెక్టర్ కి గుర్తు చేశారు. విద్యార్థుల పట్ల అదేవిధంగా గిరిజనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి గిరిజన ప్రాంతాల్లో ప్రతిరోజు ఇంటింటికి తిరిగి ప్రతి వ్యక్తికి వైద్య పరీక్షలు నిర్వహించి వారి ప్రాణాలను కాపాడాలని రాజు నాయక్ కలెక్టర్ ను కోరారు.

# వీధి కుక్కలతో బెంబేలెత్తుతున్న వాహనదారులు



ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు జులై 22:
బండి ఆత్మకూరు మండలంలోని చాలా గ్రామాల్లో గ్రామ సింహాల( వీధి కుక్కలు ) బెడద ఎక్కువగా ఉండడంతో ఆయా గ్రామాల్లోని ప్రజలు, వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. నంద్యాల నుండి ఆత్మకూరుకు వెళ్లే ప్రధాన రహదారిలో ప్రతి గ్రామం వద్ద రోడ్డు వెంట గుంపులు గుంపులుగా వీధి కుక్కలు వాహనాలను వెంబడించడంతో చాలామంది ఇప్పటికే కిందపడి ప్రమాదాల బారిన పడటం జరిగింది. కొన్ని గ్రామాల్లో చిన్నపిల్లలపై దాడి చేయడంతో తీవ్ర గాయాల బారిన పడడం జరిగింది. జిల్లాలో ఇప్పటికీ ఇది కుక్కల బారిన పడి చాలామంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. వీధి కుక్కల దాడులపై చర్యలు తీసుకోవాల్సిన గ్రామపంచాయతీ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీధి కుక్కల బారి నుండి చిన్నారులను, వాహనదారులను రక్షించాలని కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయం లో పనిచేసే ఉద్యోగుల 16 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 22:
ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు 16 నెలలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ప్రకృతి వ్యవసాయ నంద్యాల జిల్లా ప్రధాన కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యూనియన్ గౌరవాధ్యక్షులు ఏ నాగరాజు సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి ,జిల్లా కార్యదర్శి రామాంజనేయరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షురాలు మున్ని సుబ్బలక్ష్మి, రమాదేవి, కోశాధికారి లత, రాజశేఖర్ శ్రీనివాసులు, సుబ్బరాయుడు, అయ్యస్వాములు, ప్రభావతి వీరితో పాటు 500 మంది జిల్లా నలుమూలల నుండి ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిపిఎమ్ఓ కి అందజేయడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రపంచమంతా ప్రకృతి వైపు చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి ఉద్యోగుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ఒకవైపు ప్రకృతి వ్యవసాయంలో ప్రపంచవ్యాప్తంగా మూడో స్థానంలో అవార్డు తీసుకొని దానికోసం కృషిచేసిన ప్రకృతి ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం చేయడం తగదని ప్రకృతి వ్యవసాయంలో ఎలాంటి హాని జరిగినా ప్రమాద బీమా సౌకర్యం లేకపోవడం ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పిఎఫ్, ఈఎస్ఐ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు నంద్యాల జిల్లాలో 28 వేల ఎకరాలకు పైగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ రాయలసీమ జిల్లాలో నంద్యాలకు ప్రత్యేక స్థానం వచ్చేలా కృషి జరిగిందని అటువంటి కృషి చేసిన ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల పట్ల వారి కుటుంబాల పట్ల నిర్లక్ష్యం తగదని వెంటనే 16 నెలల పెండింగ్ వేతనాలను ఇవ్వాలని లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు ఈ నెల 29న చలో గుంటూరు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి తీరుతామని హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం జెండా ఎగర వేయాలి

**-ప్రతి నాయకునికి , కార్యకర్తకు అండగా ఉంటాం.**

ఆంధ్ర ప్రగతి గోస్పాడు జూలై 22:
నంద్యాల నియోజకవర్గము గోస్పాడు మండలంలోని టిడిపి కార్యాలయం నందు జరిగిన టిడిపి ఇన్చార్జిల, గ్రామా లీడర్లు , నాయకుల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు.
గోస్పాడు మండలం కు చేరుకున్న ఫిరోజ్, ఫయాజ్ కు మండలం లీడర్లు, నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గోస్పాడు మండలాన్ని ఎలక్షన్ల ముందు నాకు కేటాయించడం జరిగిందని అప్పటినుండి ప్రతి గ్రామం తిరుగుతూ ప్రతి నాయకున్ని ఆప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరడం జరిగిందన్నారు అలాగే నాయకులు కూడా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు . అలాగే గ్రామ సమస్యలు ఏమున్నా కూడా నేరుగా నాకు తెలియ చేయవచ్చని, లేకుంటే ఆ గ్రామా లీడర్లు ద్వారా తెలియజేయవచ్చు అన్నారు . ఏ కార్యకర్త అధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రతి కార్యకర్తకి సుముచిత స్థానం కల్పిస్తామని





వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
అనంతరం టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ ని గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు .. ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తామన్నారు . కార్యకర్తల పార్టీ తెలుగుదేశం పార్టీ అని గోస్పాడు మండల నాయకులు పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా ఏందో చూపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి (పసురపాడు) , దూదేకుల చిన్న హుస్సేనయ్య , శ్రీనివాస్ యాదవ్ , విశ్వనాథ రెడ్డి , ద్వారం వీరారెడ్డి , శ్రీనివాస రెడ్డి , దూదేకుల మనోజ్ , వెంకటయ్య , తులసి రెడ్డి (తెల్లపురి) , ఒంటలగల భాస్కర్ రెడ్డి , బాలిశ్వర్ రెడ్డి (ఎం కృష్ణాపురం) , ఓబుళరెడ్డి (జూలేపల్లె) , ఈశ్వర్ రెడ్డి (దీబగుంట్ల) , బోయ సుధాకర్ (S నాగులవరం) వేమరెడ్డి (నెహ్రూనగర్) , గోటికే భూపాల్ (జిల్లెల్ల) , సుబ్బయ్య (బీవీ నగర్) , రామకృష్ణ రెడ్డి (రాయపాడు) , రమేశ్వర్ రెడ్డి (Sకులూరు) , గోపాల్ రెడ్డి (సాంబావారం), రాముడు (యాళ్లూరు) , గోయింద్ రెడ్డి (కానాలపల్లె) మరియు గోస్పాడు మండలం టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సమస్యల నిలయంగా మారిన వార్డులు

**-ప్రతి సమస్యను పరిష్కరించి అందరికీ న్యాయం చేస్తాం.**

**-37 వ వార్డు నందమూరి నగర్ నందు పర్యటించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 22:
నంద్యాల టౌన్ లో ఉన్న వార్డులను గత పాలకులు సమస్యల నిలయంగా మార్చారని ఏ సమస్య వచ్చినా ఆ సమస్యను తీర్చకుండా వాటిని అలాగే వదిలేయడంతో వార్డులన్నీ సమస్యల నిలయంగా మారాయని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల టౌన్ 37వ వార్డు టిడిపి ఇంచార్జ్ మరియు మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి , మామిడి నాగరాజు కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నందమూరి నగర్ వార్డు పర్యటనలో ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనడంతో వార్డు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ వార్డు మొత్తం తిరిగి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో రోడ్లు సరింగా లేవని , కాలువలు లేకపోవడంతో మురికి నీళ్లు రోడ్డుపై ప్రవహించడంతో ప్రజలు ఇబ్బంది గురవుతున్నారని అలాగే వీధి దీపాలు లేకపోవడంతో విష సర్పాలు తిరుగుతున్నాయని తెలపడంతో వెంటనే అక్కడ ఉన్నటువంటి అధికారులకు ఆ విషయాలను తెలియజేసి పరిష్కరించాలని కోరారు అలాగే అక్కడ ఖాళీగా ఉన్న స్థలాలను కొందరు నాయకులు కబ్జా చేశారని తెలియడంతో వాటిపై కూడా త్వరలో విచారణ జరిపిస్తామని తెలియజేశారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ.. ఏ సమస్య వచ్చినా మీకు అండగా నేనుంటానని భరోసా ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో నారాయణ , ఖలీల్ , షబ్బీర్ , నీలిమ , జ్యోతి, ఉమాకాంత్ , తాటికొండ బుగ్గ రాముడు, దేరెడ్డి శివ నాగిరెడ్డి,మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని, మరాటి సూరి , బండల అక్బర్, మహేష్ బాబు , సత్యరాజు , ప్రతాపరెడ్డి , వెంకటస్వామి, %శ్రీ%శరత్ మరియు మున్సిపల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక వాసంతి ఆచూకీ విషయమై జిల్లా కలెక్టర్ ని కలిసిన ఎంవిఆర్పీఎస్ మహిళా నేతలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 22:**



నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి లో ఇంతవరకు వాసంతి ఆచూకి తెలియక పోవటంతో నంద్యాల జిల్లా కలెక్టర్ ని కలిసి మెమోరాండం సమర్పించిన ఎంవిఆర్పీఎస్ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి బోయ భారతి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..15 రోజులైనా ముచ్చుమర్రి మైనర్ బాలిక వాసంతి ఆచూకి తెలియటం లేదని,ఎప్పుడు తెలుస్తుంది జిల్లాకలెక్టర్ రాజకుమారిని అడుగగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్నీ ప్రయత్నాలు చేశామని కానీ దొరికే అవకాశం తక్కువగా ఉందని ,మహిళలు కూడా మీ మీ పిల్లలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించగా మాకు కౌన్సిలింగ్ ఇవ్వమని చెప్పటమేమిటి మీరు వాసంతి ఆచూకి త్వరగా కనుక్కోమని చెబితే ఇక అవకాశం లేదన్నట్లుగా కలెక్టర్ మాట్లాడటం భాదకరమని,ప్రభుత్వం వాసంతి ఆచూకి కనుక్కునే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని,ఇప్పటికే అనేక చోట్ల రాష్ట్రంలో మైనర్ బాలికలపై,ఆడవారిపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఆడవారిపై అఘాయిత్యాలు ఆగకపోవటం దురదృష్టకరమని పాలకుల మాటలు కోటలు దాటుతాయి కానీ ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని భారతిఆవేదన వ్యక్తం చేశారు. ముచ్చుమర్రి లో వాసంతి అనే బీసీ మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ జరిగిందని దొరికిన ముద్దాయిలు చెప్పినా అమ్మాయి ఆచూకిని వారినుండి రాబట్టటంలో ప్రభుత్వం గోరంగా విఫలం అయ్యిందని,ఘటన జరిగి 15 రోజులైనా హోంమంత్రి కానీ,డిప్యూటీ ముఖ్యమంత్రి కానీ,ముఖ్యమంత్రి కానీ ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని,ఇదే ఘటన ఇతర వర్గాలకు జరిగి ఉంటే సందర్శించకుండా ఉండేవారా,బీసీ,ఎస్సి,ఎస్టీ,మైనార్టీ వర్గాలకు ఒకన్యాయం,ఇతర వర్గాలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. కేవలం 10 లక్షలు వాసంతి కుటుంబానికి జిల్లా మంత్రులద్వారా ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తే ప్రభుత్వం తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవలసి వస్తుందని వాసంతి ఆచూకి కనుక్కుని కుటుంబానికి అప్పజెప్పాలని 50 లక్షలు,5 ఎకరాల పొలం తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఆచూకి కనుక్కోకుండా ఇలానే వదిలేస్తే ఇతరులు కూడా ఇలానే ఆధారాలు లేకుండా ఇంకా ఎన్నో అఘాయిత్యాలకు పాల్పడే అవకాశం ఉందని,మహిళలకు ఇది శాపంగా తయారు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు,కలెక్టర్ ని కలిసిన వారిలో ఎంవిఆర్పీఎస్ నియోజకవర్గ మహిళానేత లక్ష్మి, పట్టణ మహిళా నాయకురాళ్లు బోయ రాణి,పెద్దక్క,సుబ్బక్క,ఎంవిఆర్పీఎస్ మండల గౌరవాధ్యక్షులు ఓబులేసు,మండల నాయకులు రవి,పట్టణ నాయకులు నగేష్ నాయుడు ,బీసీ మహిళా సంఘ నేతలు లలిత,యాగంటమ్మా,పద్మ తదితరులు పాల్గొన్నారు.